లింకురోడ్లకు మరమ్మతులెప్పుడో..?

- అధ్వానంగా చిలుకూరు, కొత్తకొండాపురం, ఆర్లెగూడెం వెళ్లే రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు


చిలుకూరు చెరువు దగ్గరలో అధ్వానంగా ఉన్న లింకురోడ్డు


చిలుకూరు నుంచి కొత్తకొండాపురం మధ్యలో అధ్వానంగా ఉన్న లింకురోడ్డు

చిలుకూరు : మండల కేంద్రం చిలుకూరు నుంచి ఆర్లెగూడెం, కొత్తకొండాపురం వెళ్లే లింకురోడ్డు అధ్వానంగా తయారైంది. సుమారు 5కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా రోడ్డు ఇరుపక్కలా వ్యవసాయ భూములు ఉండడంతో ఆక్రమణకు గురికావడంతో రోడ్డు వెడల్పు మరింత తగ్గింది. ఈ రోడ్డులో ఎదురెదురుగా రెండు వాహనాలు వస్తే కనీసం పక్కకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అదే విధంగా ఈ రోడ్ల లో కంకర తేలి ప్రమాదకరంగా తయారైంది. చిలుకూరు నుంచి ఆర్లెగూడెం, కొత్త కొండాపురం మీదుగా ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, పాత కొండాపురం, మాధవగూడెం నుంచి విజయవాడ- హైదరాబాద్ నేషనల్ హైవే వరకు వెళ్లొచ్చు.

ఇబ్బందులు పడుతున్న రైతులు..

ఈ రోడ్డులో చిలుకూరు, ఆర్లెగూడెం, పాత కొండాపురం గ్రామాలకు చెందిన రైతుల పొలాలు ఉంటాయి. నిత్యం ఈ రోడ్డులో వందల మంది రైతులు తమ పొలాలకు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు అధ్వానంగా మారడంతో రైతులు తమ పొలాలకు అవసరాల నిమిత్తం మందు కట్టలు, అదే విధంగా మూగజీవాలకు గడ్డి తీసుకెళ్లడానికి కనీసం ద్విచక్ర వాహనాలపై సైతం వెళ్ల లేని పరిస్థితి నెలకొంది. వరినాట్లు, వరికోతల సమయంలో ట్రాక్టర్లు, వరికోతల మిషన్లు వెళ్లాలంటే మరింత ఇబ్బందిగా మారుతుందని రైతులు వాపోతున్నారు. ఈ రోడ్డు పొడవునా పొలాలే ఉండడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదని రైతులు అంటున్నారు. ప్రజాప్రతినిధులను, పార్టీల నాయకులను అడిగితే ఈ రోడ్డుకు అంచనాలు వేశాము.. మరమ్మతులు చేస్తామని చెప్పడమే కాని నేటి వరకు సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ప్రయాణం చేయాలంటే ఇబ్బంది పడుతున్నాం



చిలుకూరు నుంచి పాత కొండాపురం, ఆర్లెగూడెం వరకు రోడ్డు మొత్తం అధ్వానంగా ఉంది. ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డుకు మరమ్మతులు చేయాలని పలుమార్లు అధికారులకు, నాయకులకు విన్నవించినా ప్రయోజనం లేదు. తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలి.

– పూల వాసు, రైతు, చిలుకూరు

స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలి


రైతు సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్

హుజూర్‌నగర్ : స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, రైతుల పంటలను చట్టబద్ధంగా కొనుగోలుకు ప్రభుత్వాలు హామీ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పట్టణ, మండల మహాసభలను పట్టణంలోని హనుమాన్ లింగయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ఉత్పత్తికి అయిన ఖర్చుకు 50శాతం కలిపి మద్దతు ధరలను ప్రకటించాలని కోరారు. రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ పూర్తిగా అందించాలని, పంటల సాగు ముందే రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన కోరారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తొలుత ఆ సంఘం పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జక్కుల రమేష్, పోసుబాటి వాసు దేవరావు, కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, రైతు సంఘం నాయకులు యల్లావుల రాములు, ఎం.వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, మామిడి నరసయ్య, కందుల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్, ఎల్లావుల ఉమ, సైదులు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

హుజూర్‌నగర్ : ఖురాన్‌లో అల్లాహ్ చూపిన మార్గంలోనే జమాతే ఇస్లామి హింద్ సంస్థ కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆ సంస్థ పట్టణ అధ్యక్షుడు మజీద్ అన్నారు. రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగాఉపవాస దీక్షలకు ఉపక్రమించిన నిరుపేద ముస్లింలకు ఆదివారం 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, నగదు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం


కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న బ్రహ్మశ్రీ వెంకటేశ్వరశర్మ

గరిడేపల్లి : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయ 10వవార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్ వీరమల్ల రమేష్, గురుస్వామి కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేశారు. వార్షికోత్సవం సందర్భంగా బ్రహ్మశ్రీ వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఉదయం ధ్వజారోహణం, గణపతి పూజ, పంచామృతాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మహా పడిపూజ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటాం


రఘు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంద కృష్ణమాదిగ

కోదాడరూరల్ : పట్టణానికి చెందిన జర్నలిస్టు రఘు కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. ఆయన ఆదివారం పట్టణంలోని రఘు నివాసానికి వెళ్లి ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రఘు కుటుంబానికి ఎమ్మార్పీఎస్, ఎంజేఎఫ్ సంఘాల నాయకులం అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికారప్రతినిధి ఏపూరి రాజుమాదిగ, పడిమర్తి గాంధీ, యలమర్తి రాము మాదిగ, చెరుకుపల్లి శ్రీకాంత్, కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్‌మాదిగ, చీమ శేఖర్, సత్యరాజు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, గంధం పాండు, శ్రావణ్, స్నేహలతచౌదరి, లక్ష్మీనారాయణ, కనకయ్య తదితరులు ఉన్నారు.

ఉత్తమ క్లబ్‌గా నేరేడుచర్ల లయన్స్‌క్లబ్


ఉత్తమ క్లబ్ అవార్డును అందుకుంటున్న నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : ఉత్తమ సేవలు అందించినందుకుగాను నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఉత్తమ క్లబ్‌గా ఎంపికైంది. ఆదివారం నల్లగొండలో జరిగిన రీజియన్ సమావేశంలో రీజియన్ చైర్మన్ సురేందర్ నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ సభ్యులు చేసిన సేవలను గుర్తించి ఉత్తమ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా జీఎస్‌టీ మల్టిపుల్ కోఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి, మాజీ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్ రావు, డిస్ట్రిక్ గవర్నర్ యారాల ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ వైస్ ప్రెసిడెంట్ గవర్నర్ టూ కూవీ ప్రసాద్, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్‌పర్సన్ బట్టు మధు, యడవల్లి సత్యనారాయణరెడ్డి అందించిన సహకారంతోనే నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఉత్తమ అవార్డుకు ఎంపికైందని, ఆ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంజేఎఫ్ లయన్ కట్టా శ్రీనివాస్‌రెడ్డి, క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిత్రం విశ్వనాథ్, వసవ కోటేశ్వర్‌రావు తదితరులున్నారు.

ఇసుక లారీల పట్టివేత

కోదాడరూరల్ : ఏపీ నుంచి తెలంగాణలోకి అక్రమంగా వస్తున్న రెండు ఇసుక లారీలను ఆదివారం రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ఎస్‌ఐ ఎం.అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ వద్ద గల మున్నేరు వాగు నుంచి రెండు లారీలలో ఇసుకను కోదాడ తరలిస్తుండగా తెల్లవారుజామున నల్లబండగూడెం శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. లారీలను స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌లు చిక్కుల రాజేష్, పెసరవలి మరియదాస్, ఓనర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి


వీడ్కోలు కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శన

హుజూర్‌నగర్ : విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, బాధతో కాకుండా బాధ్యతతో చదువుకొని భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎండీఆర్ ఉన్నత పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎండీఆర్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పదోతరగతిలో మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులకు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఏఓ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో ఆదివారం శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యహోమం, మూలవారాట్‌కు పంచామృతాభిషేకం, విశేష పూజలు చేపట్టారు. శ్రీస్వామి అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోలు మహోత్సవం జరిపారు. ఆ తర్వాత కల్యాణతంతు పూర్తి చేసి స్వామి అమ్మవార్లను గరుడ వాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. నీరాజన మంత్ర పుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శేషగిరిరావు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీపాదరావుకు ఘన నివాళి


హుజూర్‌నగర్ :శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

హుజూర్‌నగర్ : పట్టణంలో మాజీ మంత్రి, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యుత్ జిల్లా ప్రత్యేక అధికారి, సీఈ కామేష్, డీఈ వెంకటకృష్ణయ్య, ఏడీఈలు సక్రునాయక్, నాగిరెడ్డి, ఏఈ రాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సూపరింటెండెంట్ జోగు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శౌరిరెడ్డి, గోపి, సాయినాథ్, ప్రసాద్, జోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌రూరల్ : నివాళులర్పిస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి తదితరులు

అనాలోచిత నిర్ణయంతో విద్యార్థులపై ఒత్తిడి


సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్

నేరేడుచర్ల : ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయంతో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పడే ప్రమాదం ఉందని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు కొమ్మరాజు వెంకట్ అన్నారు. ఈ నెల 5నుంచి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షా హాల్‌కు 8:45గంటల లోపే అనుమతి ఇస్తామని, ఆ తరువాత గేటు వేస్తామని అనడం సరైంది కాదన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక్కో సమయంలో విద్యార్థులు సమయానికి అందుకోలేకపోతే, వచ్చే సరికి గేటు వేస్తే వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు, ప్రభుత్వం 8.45 గంటలకు కాకుండా 9గంటల వరకు అయినా అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వినయ్ తదితరులున్నారు.

సైన్స్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి


విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ మోడల్స్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడ : విద్యార్థులు సైన్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శాస్త్రీయ విజ్ఞానంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జయ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ మోడల్స్‌ను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకు తీసి వారిని ప్రోత్సహించడానికి సైన్స్ ఫెయిర్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అనంతగిరి మండల విద్యాధికారి శ్రీనివాస్ పాఠశాల హెచ్‌ఎం చిలువేరు వేణు, పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంభులింగేశ్వరస్వామి ఆలయంలో పూర్ణాహుతి


పూర్ణాహుతిలో పాల్గొన్న ఈఓ, చైర్మన్

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఐదో రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతం, అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన చేపట్టారు. అనంతరం పూర్ణాహుతి, వసంతోత్సవం, త్రిశూల తీర్థం ఆశీర్వచనాలు, మహానివేదన, మంగళనీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శంభిరెడ్డి, ఈఓ కొండారెడ్డి, అర్చకులు, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టోల్ రుసుము రద్దు చేసే వరకూ ఉద్యమం


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నేరేడుచర్ల : మిర్యాలగూడ మండలంలోని జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై అలగడప వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన టోల్‌గేట్ వద్ద నేరేడుచర్ల పట్టణ, మండల వాహనదారులకు టోల్ రుసుము రద్దు చేసేంత వరకూ ఉద్యమం ఆగదని అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పలువురు నేతలు మాట్లాడారు. టోల్‌గేటుకు 20కిలోమీటర్ల దూరంలో ఉన్న నేరేడుచర్ల పట్టణ వాహనదారుల వద్ద వసూలు చేయడంతో ప్రతినిత్యం వైద్య, విద్య కోసం మిర్యాలగూడకు వెళ్లాల్సి వస్తుందని, టోల్ రుసుముతో వాహనదారులకు అధిక భారం పడుతుందని, ప్రతి దానికి వెళ్లాల్సి వస్తుందని, ఈ విషయంలో భాగంగా టోల్‌గేటు రుసుమును మినహాయించాలన్నారు. లేని పక్షంలో ఈనెల 10న ఉద్యమ కార్యచరణ చేపడతామని అఖిల పక్షనేతలు హెచ్చరించారు. సమావేశంలో అఖిల పక్ష నేతలు కోణతం చిన వెంకట్‌రెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, బచ్చలకూరి ప్రకాశ్, నాగండ్ల శ్రీధర్, చిత్తలూరి పెద్ద సైదులు, దూళిపాల ధనుంజయనాయుడు, కొదమగుండ్ల నగేష్, ముద్రు శ్రీనివాస్‌రావు, పానుగోటి జంగారావు, సకికొప్పుల నాగేశ్వర్‌రావు, కొణతం నాగిరెడ్డి, రాము, పిచ్చిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సురేష్ తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ


లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బొల్లం మల్లయ్యయాదవ్

మోతె : బీఆర్‌ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రావిపహాడ్‌కు చెందిన పార్టీ ముఖ్యకార్యకర్త కుక్కడపు భిక్షం తల్లి కుక్కడపు లక్ష్మమ్మ దశదిన కర్మలో, అదే గ్రామంలో ఎర్రబోయిన లక్ష్మమ్మ దినకర్మలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారితో మాట్లాడారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, సీనియర్ నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, నూకల యుగంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శామలేటి కోటేష్, గ్రామశాఖ కార్యదర్శి బాల ఉప్పలయ్య, పొడపంగి కిష్టయ్య, భిక్షం, కారింగుల శ్రీనివాస్, కోడి లింగయ్య, కుక్కడపు భిక్షం, అక్కినపల్లి రవీంద్రాచారి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయి


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

కోదాడరూరల్ : క్రీడా పోటీలు సోదరభావాన్ని పెంపొందిస్తాయని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని కట్టకమ్ముగూడెం బైపాస్‌రోడ్ గ్రౌండ్‌లో కోదాడ ప్రీమియర్ లీగ్ సీజన్-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడాల్లో రాణించి కోదాడకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, రాజేష్, షేక్.నయీం, కర్ల సుందర్‌బాబు, పంది తిరపయ్య, మస్తాన్, నిర్వాహకులు ఉన్నారు.

అలరించిన బాలనాగమ్మ నాటక ప్రదర్శన


బాలనాగమ్మ నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

మఠంపల్లి : మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో మూడో రోజుల పాటు శ్రీవీరమణి నాట్యకళామండలి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజామువరకు దాచేపల్లి శ్రీలక్ష్మీ సినీ సెట్టింగ్‌పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కళాకారులు ప్రదర్శించిన చారిత్రక, జానపద, పౌరాణిక పద్యనాటకం అలనాటి ।బాలనాగమ్మ ।ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రముఖ హార్మోనిష్టు పి.వినాయకరాజు దర్శకత్వంలో నటన ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. అనంతరం పలువురు కళాకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళానాట్య మండలి అధ్యక్షుడు సాదా వీరమణి కొండయ్య, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మారి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య, గౌరవాధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు ప్రకాష్‌బాబు, కేతవరపు సైదులు, కళాకారులు షేక్ సైదులు, శంకరాచారి, ఉప్పు క్రిష్ణారావు, బత్తిని ధర్మయ్యగౌడ్, జనిగె వెంకటేశ్వర్లు, వేణు, కొండలుశాస్త్రీ, ఖాశిం, కొండలుగౌడ్, వీరమణి, అశ్విని, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

మునగాల : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1998-99విద్యాసంవత్సరంలో పదోతరగతి విద్యనభ్యసించిన ఆనాటి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 25ఏళ్లనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఒకరికొకరు ఆప్యాయం పలుకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో మరణించిన స్నేహితుల కోసం చేసిన ఆర్థికసాయం భవిష్యత్‌లో కలిసి పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు తదితురులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మంత్రి ఉత్తమ్‌కు సన్మానం


మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కృష్ణానాయక్

మఠంపల్లి : మండలంలోని కృష్ణాతండాకు చెందిన రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ భూక్యా క్రిష్ణానాయక్ ఆదివారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణానాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

బీసీబంధు అమలు చేయాలి


మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

నేరేడుచర్ల : మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న బీసీలకు బీసీబంధు పథకాన్ని అమలు చేయాలని, రూ.10లక్షల ఆర్థికసాయం అందించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయ నాయుడు కోరారు. ఆదివారం స్థానికంగా జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో బీసీలకు రూ.20వేల కోట్లు బీసీల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తామని హామీలను ఇచ్చినారని, గత బడ్జెట్‌లో రూ.9,700 కోట్ల వరకే కేటాయించారని అన్నారు. కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన అన్నీ రకాల హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. సమావేశంలో బీసీ నాయకులు వెంకట్, దూపాటి అనిల్, నక్క వెంకట్, సాహెబ్ తదితరులున్నారు.

యూత్ కాంగ్రెస్ కమిటీల ఎన్నిక

నడిగూడెం : మండల పరిధిలోని ఎకలాస్‌ఖాన్‌పేట, ఎకలాస్‌ఖాన్‌పేట తండాలలో ఆదివారం యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు గుండు మహేందర్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖల నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఎకలాస్‌ఖాన్‌పేట గ్రామ శాఖ అధ్యక్షుడిగా బొలికొండ నాగేందర్, ఎకలాస్‌ఖాన్‌పేట తండా అధ్యక్షుడిగా భూక్యా నరేష్‌తో పాటు మరో 20మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల నాయకుడు దేవబత్తిని రమేష్‌ప్రసాద్, మండవ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న


అన్నదానం నిర్వహిస్తున్న వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఎస్ఎస్ రావు

కోదాడ : అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న అని కోదాడ వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఎస్ఎస్.రావు అన్నారు. పట్టణంలోని అశోక్‌నగర్‌లో గల మానసిక వికలాంగుల కేంద్రంలో ఆదివారం హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది వెంకట లక్ష్మీనర్సింహరావు-కాంతామణిల పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పత్తి నరేందర్, చల్లా లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

భగవద్గీతను చదవాలి


త్రైత్ర సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

హుజూర్‌నగర్ : సర్వ మానవాళికి సమన్వయ జ్ఞానాన్ని అందించిన త్రైత్ర సిద్ధాంత భగవద్గీతను ప్రతిఒక్కరూ చదవాలని త్రైత్ర సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కోదాడ కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం పాల్గుణ మాసం పురస్కరించుకుని త్రైత్ర సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కోదాడ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరస్వామి రచించిన ఆధ్యాత్మిక రచనలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, సిరి, శివరామకృష్ణ, శైలజ, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తా చెదారం తొలగింపు

గరిడేపల్లి : మండలంలోని రాయినిగూడెంలో గల అంబేద్కర్ గ్రౌండ్‌లో నిల్వ ఉన్న చెత్తా చెదారాన్ని ఆదివారం విద్యార్థులు శుభ్రం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు రత్నరాజ్, శశి, లక్కి, పార్థు, చెర్రీ, శ్రీరామ్, అరవింద్, నానీ, భగత్, రిషి, మనోజ్, గౌతమ్, బిట్టు, సన్నీ, బన్నీ, నవదీప్, కౌశిక్ పాల్గొన్నారు.